తరిగొప్పుల : నర్సాపూర్‌లో శ్రీరాముడి అక్షింతలతో భక్తులు

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

దేవరుప్పుల, జనవరి 6 : ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన నేపథ్యంలో అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలను శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో రామభక్తులు పంపిణీ చేశారు. స్వామివారి ప్రతిష్ఠాపన రోజు రాముడి పటం వద్ద అక్షింతలు ఉంచి దీపారాధనతో పూజలు చేయాలని వారు కోరారు. పెదమడూరులో రామభక్త మండలి నిర్వాహకుడు దుబ్బ రాజశేఖర్, అర్చకుడు మోటకోడూరు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో మహిళలు సీతారాముల గీతాలు ఆలపిస్తూ కోలాటాలతో తరలివచ్చి ఇంటింటికీ అక్షింతలు అందించారు. సీతారాంపురం ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఎంపీపీ బస్వ సావిత్రి, సర్పంచ్ రెడ్డిరాజుల రమేశ్ నేతృత్వంలో అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బస్వ మల్లేశ్, బస్వ వెంకన్న, పైండ్ల రవి పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నుంచి వచ్చిన అక్షింతలను మండల కేంద్రంతోపాటు అంకుషాపూర్, నర్సాపూర్ గ్రామాల్లో సర్పంచులు ముక్కెర బుచ్చిరాజ్‌యాదవ్, బెల్లం రాజు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో బేజగం భాస్కర్, గోలి సతీశ్, భట్టు సురేందర్ రెడ్డి, ముక్కెర నరేందర్, పెద్దబోయిన రాజు, పందిల్ల బ్రహ్మాచారి, పోతరబోయిన మల్లేశం, నడిగొట్టు సతీశ్, వినేశ్‌గౌడ్, ఏడెల్లి రాకేశ్‌రెడ్డి, అర్జుల అరుణ్‌రెడ్డి, అల్లిబిల్లి మహేందర్, శ్రీనివాస్, సంపత్, బెల్లం రమేశ్ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : అయోధ్య రాముడి అక్షింతలను లింగాలఘనపురంలో అర్చకుడు అవ్వారు ఉమానాథ్‌శర్మ నేతృత్వంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాదం విజయమనోహర్, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, ఉపసర్పంచ్ కేమిడి కవితవెంకటేశ్,నాయకులు కేమిడి సాయిమల్లయ్య, ఆకుల భాస్కర్, జాగిళ్లపురం అబ్బులు, బెజ్జం చంద్రయ్య, ఎడ్ల రాజు, మహేశ్వరం మచ్చేందర్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : అయోధ్య రామమందిరం క్షేత్రతీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిన అక్షింతలను శనివారం పాలకుర్తిలో ఇంటింటికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్, ట్రస్ట్ సభ్యులు ఇమ్మడి దామోదర్, భాస్కర్, చిలుకమారి సోమేశ్వర్, గజ్జి సంతోశ్‌కుమార్, రాంరెడ్డి, కమ్మగాని మధు, నారాయణ, శ్రీవాణి, మమత, కడుదుల నిరంజన్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : అయోధ్యలోని రామాలయం నుంచి పంపిన అక్షింతలను మండల కేంద్రంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బల్ల శ్రీనివాస్, మార్కేండేయస్వామి ఆలయ పూజారి గణపురం ఆనంద్‌తో పాటు భక్తులు అందజేశారు. కార్యక్రమంలో జంజిరాల కిషన్, నరేశ్, బండ మల్లేశ్, మండల నవీన్, వెంకటేశం, సిద్ధులు, కుడికాల సంజన, రజిత,అమ్ములు, కనకయ్య పాల్గొన్నారు.

రఘునాథపల్లి సర్పంచ్ సస్పెన్షన్

రఘునాథపల్లి, జనవరి 6 : రఘునాథపల్లి సర్పంచ్ పోకల శివకుమార్‌ను పదవి నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య శనివారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఉప సర్పంచ్ యాద రాములుకు తాత్కాలికంగా సర్పంచ్ బాధ్యతలు అప్పగించేట్లు పంచాయతీ విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. రఘునాథపల్లి సర్పంచ్ పోకల శివకుమార్‌పై గత నెల 18న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదవడంతో ఆయన్ను అరెస్ట్ చేశారు. జనగామ జిల్లా కోర్టు శివకుమార్‌కు 12 రోజులు రిమాండ్ విధించగా అతను జనగామ సబ్ జైల్‌లో ఉన్న విషయం విదితమే. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం– 2018 సెక్షన్ 277 ప్రకారం పబ్లిక్ సర్వెంట్ ఎవరైనా రెండు రోజుల కంటే ఎక్కువ కాలం జైలు శిక్ష అనుభవిస్తే వారిని విధుల నుంచి తప్పించాల్సిందేనని చట్టం చెబుతున్నదని అధికారులు తెలిపారు.

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- రోజువారీ వివరాలను అధికారులు పొందుపర్చాలి
- 'ప్రజాపాలన' తనిఖీలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

లింగాలఘనపురం, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్‌లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశపు హాలులో, ఐకేపీ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటీకరణను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పింకేశ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన దరఖాస్తుల కౌంటర్ల వివరాలతో పాటు ప్రతి అంశాన్ని కంప్యూటర్లో నమోదు చేయాలన్నారు. ఏ రోజు ఏ గ్రామ సభలో ఎన్ని దరకాస్తులు వచ్చాయో పేర్కొనాలని సూచించారు. ఏ పథకానికి ఏ గ్రామంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే వివరాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో స్పెషలాఫీర్లు, లత, శంకర్, తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఎంపీవో మల్లికార్జున్, సూపరింటెండెంట్ సీతారాంనాయుడు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని బండ్లగూడెంలో మూడు కౌంటర్ల ద్వారా 352 దరఖాస్తులు, గుమ్మడవెల్లిలో నాలుగు కౌంటర్ల ద్వారా 585 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమాల్లో సర్పంచులు కాటం విజయకుమారస్వామి, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, స్పెషలాఫీసర్లు లత, శంకర్, తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో సురేందర్ నాయక్, ఎంపీవో మల్లికార్జున్, సూపరింటెండెంట్ సీతారాంనాయుడు, ఏవో వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హంసమ్మ, సావిత్రి, ఏఈలు శ్రీనివాస్, శంకరయ్య, ఝాన్సీ, రోహిణి, అంగన్‌వాడీ టీచర్లు కోటేశ్వరి, రాజేశ్వరి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

లింగాలఘనపురం ఎంపీడీవో కార్యాలయంలో తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

దేవరుప్పుల, జనవరి 6 : గ్రామాల్లో అర్హులందరికీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పా లకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నా రు. మండలంలోని సింగరాజుపల్లిలో శనివారం జరిగిన ప్రజాపాలన గ్రామసభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేర అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని యశస్వినీరెడ్డి తెలిపారు. ప్రాధాన్యతాక్రమంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుంచి అభయహస్తం దరఖాస్తులను ఆమె స్వయంగా తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, సర్పంచ్ గోపాల్దాస్ మల్లేశ్, ప్రత్యేకాధికారి హుస్సేన్, ఎంపీడీవో ఉమామహేశ్వర్, ఏపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు

దరఖాస్తులు తీసుకుంటున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

జనగామ పట్టణంలో 18,025 దరఖాస్తులు

30వార్డుల నుంచి స్వీకరణ

జనగామ చౌరస్తా, జనవరి 6 : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణంలోని 30 వార్డుల నుంచి 18,025 దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి తెలిపారు. ఇందులో 14,362 అర్జీలు ఆరు గ్యారెంటీల పథకానికి సంబంధించినవి కాగా, మిగతా 3,843 దరఖాస్తులు రేషన్ కార్డు, ఇతరాత్రా వాటికి చెందినవని తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఆదేశాల మేరకు యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో 'ప్రజాపాలన' ప్రత్యేక ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో డాటా ఎంట్రీ ఆపరేట్ల చేత పకడ్బందీగా నమోదు చేయిస్తున్నామని చంద్రమౌళి వివరించారు.

నర్మెటలో..

నర్మెట : చివరి రోజు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం మండలంలోని గుంటూరుపల్లి, ఇప్పలగడ్డ, దొంగచెలిమెతండాల్లో సర్పంచ్‌లు నీరేటి రాణీసుధాకర్, భూక్యా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్లు దామోదర్‌రావు, ప్రసాద్, ఎంపీడీవో ఖాజనయీమొద్దీన్, ఏపీవో రమాదేవి, ఏపీఎం మదారపు రవి పాల్గొన్నారు.

పిల్లల చదువుపై శ్రద్ధ చూపాలి

సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి విక్రమ్

లింగాలఘనపురం, జనవరి 6 : కూలి పను లు చేసే మహిళలు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలని, వారిని పాఠశాలలో చేర్పించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ అన్నారు. మండలంలోని నెల్లుట్ల జంగాలకాలనీలో శనివారం జరిగిన పేదరిక నిర్మూలన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులను బడిలో చేర్పిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పేదరికానికి బాల్యవివాహాలే కారణమన్నారు. సమస్యలపై జిల్లా న్యాయసేవ అధికారి సంస్థకు నివేదిస్తే న్యాయం జరిపిస్తామన్నారు. పదో తరగతి చదివి ఆ తరువాత మానేసిన లావణ్యను ఇంటర్‌లో చేర్పించి చదివిస్తామన్నారు. కార్యక్రమంలో లీగల్ డిఫెన్సు కౌన్సిల్ సిస్టం చీఫ్ ఎం రవీంద్ర, అసిస్టెంట్ డిఫెన్సు కౌన్సిలర్లు ఈ జోత్స్న, శ్రీహరి, ఎన్‌జీవో దీప్తి రమేశ్, సుందరయ్య, మల్లయ్య, చంద్రయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గడ్డి విత్తనాల పంపిణీ

తరిగొప్పుల, జనవరి 6 : మానోసు యూనిదాస్ వారి సహకారంతో లోడి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డీ విజయ్‌పాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మాన్‌సింగ్ తండా, భోజ్యాతండా, చింతల తండా, బొత్తగట్టునాగారంలో శనివారం రైతులకు గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లోడి సంస్థ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ బాలశౌరి, మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ, కనకం రవీందర్, తిరుమల, భూక్యా బిచ్చు, పీ రమేశ్, శంకర్ పాల్గొన్నారు.

అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్

పరిశీలించిన అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్న ఆపరేటర్లు

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 6 : 'ప్రజాపాలన'లో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అధికారులు ఆన్‌లైన్ చేస్తున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో షిఫ్టునకు 15 మంది చొప్పున రెండు షిఫ్టుల్లో ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం వరకు 15,390 దరఖాస్తులు రాగా, రోజుకు సుమారు 1500 వరకు ఆన్‌లైన్ చేస్తున్నట్లు ఆయన వివరించారు. 15రోజుల్లో ఆన్‌లైన్ పూర్తి కావొచ్చన్నారు.

ఆన్‌లైన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్లు

దేవరుప్పుల : అభయహస్తం దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో ఆన్‌లైన్ చేస్తుండగా శనివారం అదనపు కలెక్టర్లు లలిత్‌కుమార్, సుహాసిని వేర్వేరుగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలో 13 వేల దరఖాస్తులు రాగా వీటన్నింటినీ ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. ఇందుకోసం 42 మంది కంప్యూటర్ ఆపరేటర్లు శ్రమిస్తుండగా రోజుకు 1600 దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలని అధికారులు నిర్దేశించారు. శనివారం సర్వర్ సమస్యతో 1450 దరఖాస్తులకు ఆన్‌లైన్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇదే సందర్భంగా డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని ఈ సేవ టెక్నికల్ మేనేజర్ దుర్గారావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు డీఈవో రాము, ఈఈ హుస్సేన్, తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో ఉమామహేశ్వర్, నాయబ్ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎంపీవో సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్..

బచ్చన్నపేట : ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసే ప్రక్రియ మండలంలో జోరుగా కొనసాగుతున్నది. త హసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృ ష్ణ, ప్రత్యేకాధికారులు వినోద్‌కుమార్, ఇస్మాయిల్, బాలకృష్ణ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నా రు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రఘురామకృష్ణ ఆధ్వర్యంలో ఆరు, ఐకే పీ కార్యాలయంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో ఆరు కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. ఆపరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. డాటా ఎంట్రీ పనులు చురుగ్గా కొనసాగిస్తున్నారు. ఈ డాటా ఎంట్రీ వారం రోజుల్లో పూర్తి చేయాలన్న కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు చ కాచకా ఆన్‌లైన్ ప్రక్రియ నిర్వహిస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అంజనా హోమియో క్లినిక్



★అంజనా హోమియో క్లినిక్ డా॥.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, న్యూ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్ర. సెల్: 9959638214. NTW-323110

LEASE/ RENT

★SVSL ARCADE for Corporate IT-Banks, Retail, Co-Working, Super Markets, Show Rooms etc., 10725 Sq.Fts built-up Buildings, Near: EPF Office, New Darga, NIT Road, Wgl. Cell: 8463900555, 9849197838. NTW-323112

HOUSE FOR SALE

★Hunter Road 600 Sq.yds., E/F Property with (G+1) Independent House Built in 200 yds. for Sale @ Subedari Road, Hanumakonda. Genuine Buyers only Contact @ 9052224110. NT-319210

OWN BUSINESS OFFER



★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603. NT-2580

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-323107

WANTED

★ICICI, HDFC, Axis, Indusland Banks Personal Loans & Credit Cards for Sales. Exp. & Freshers, Female Tele Callers కావలెను. Salary+Inc., Job Location: HNK. Cont: 8886188690, 9393113929. NTW-5683

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559 NTK-317355

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024. NT-319407

WANTED HOSPITAL STAFF

★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12pm to 2pm. NTW-0334

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618 9182777213

WARANAGAL 9182777556 9182777557 9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

జడ్పీ సీఈవో అనిల్‌కుమార్

బచ్చన్నపేట, జనవరి 6 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ సూచించారు. శనివారం టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన కొత్త సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, యూనీఫాంలు, పుస్తకాలను ప్రభుత్వం ఇస్తున్నదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, నోడల్ అధికారి మూర్తి, కాంప్లెక్స్ హెచ్‌ఎం నీలం వేణుతోపాటు టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు మహ్మద్ అంకుషావళి, కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు దమ్ము నర్సింహారెడ్డి, మహంకాళి యాదగిరి, ఖలీల్‌అహ్మద్, నరేందర్, మహేందర్‌రెడ్డి, అంబదాసు, సత్తిరెడ్డి, భాస్కర్, ఐలయ్య, నిర్మల, చంద్రకళ పాల్గొన్నారు.

రేపు జనగామలో జాబ్ మేళా

జనగామ చౌరస్తా, జనవరి 6 : జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు హైదరాబాద్ వెల్‌స్పన్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 8న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పన జిల్లా అధికారి సీహెచ్ ఉమారాణి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని ఏకశిల ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో సిస్టం ఆపరేటర్, మెషిన్ ఆపరేటర్‌గా 80పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఐటీఐ, ఇంటర్ వొకేషనల్, డిగ్రీ పూర్తి చేసి, 18నుంచి 32 ఏళ్ల వయసున్న నిరుద్యోగులు మాత్రమే అర్హులని సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో జాబ్ మేళాకు హాజరుకావాలని ఉమారాణి కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ జే గీతను సెల్ నంబర్ 7995430401లో సంప్రదించాలన్నారు.

గ్రీన్‌కలర్స్ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు,చిన్నారులు

పడమటికేశ్వాపూర్‌లో గ్రీన్‌కలర్స్ డే

బచ్చన్నపేట, జనవరి 6 : పడమటికేశ్వాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం గ్రీన్ కలర్స్‌డేను నిర్వహించారు. పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు, ఆకుపచ్చని రంగు ప్రాముఖ్యతను తెలిపేలా అవగాహన కల్పించారు. ప్రతి శనివారం పాఠశాలలో ఓ వినూత్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎం రజితజ్యోతి వెల్లడించారు. ఉపాధ్యాయులు కరుణాకర్, శ్రీదేవి, రాపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో క్రీడల అభివృద్ధికి సహకరిస్తా

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, జనవరి 6: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నారబోయినగూడెంలో సేవాలాల్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ పోటీలను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. నియోజకవర్గంలో మినీ స్టేడియాల మంజూరుకు కృషి చేస్తానని యశస్వినీరెడ్డి వి వరించారు. అనంతరం గ్రా మంలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలించి పనులపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బైరి భార్గవ్, సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు కున్‌సోత్ ప్రవీణ్, మాలోత్ సురేశ్, చిక్కుడు ప్రభాకర్, కోల వేణు, సమ్మయ్య, ఆర్ వెంకట్‌రెడ్డి మాజీ సర్పంచ్ సుధగాని రవీందర్, దొంగరి సోమయ్య పాల్గొన్నారు.

ముందు 'రైతుబంధు' అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అక్కపల్లిగూడెం రైతులు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 6 : ప్రజాపాలన పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందు రైతుబంధు పథకం డబ్బులివ్వాలని, రూ.2 లక్షల పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని అక్కపల్లిగూడేనికి చెందిన రైతులు విలేకరులతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాలో ఎకరానికి రూ.7500 ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయడంలేదన్నారు. పొలాల్లో ఓ వైపు నాట్లు వేస్తున్నా నేటికీ ఎకరానికిపైబడి ఉన్న రైతులకు రైతు బంధు డబ్బులు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వ్యవసాయ పనుల కోసం అప్పులు చేయాల్సి వస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు యార(సెల్) కొమురెల్లి, బొమ్మగళ్ల ఎల్లయ్య, యార జన్నయ్య, బీ రాజు, యార నర్సయ్య, పిట్టల పెద్దాపురం, చెన్నోజు జీవ పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు

దరఖాస్తుల ఆహ్వానం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 6 : సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతు లు, సాధారణ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 20వరకు దరఖాస్తు చేసుకోవచ్చని గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ జీ కాళహస్తి తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక గ్రామ పంచాయతీలో సర్పంచ్ సురేశ్‌కుమార్‌తో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. కాళహస్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కేజీ టు పీజీ వరకు నా ణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో

వృద్ధుడి మృతి

జనగామ చౌరస్తా, జనవరి 6 : జనగామ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద శనివారం ఓ ఆటోను వెనక నుంచి కారు ఢీకొంది. ఆటో ముందు సీటులో కూర్చున్న అంబేద్కర్‌నగర్ ఏరియాకు చెందిన వృద్ధుడు ఏదునూరి యాదగిరి(70)కి గాయాలయ్యాయి. బాధితుడిని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మతిస్థిమితం లేని మహిళను పోలీసులకు అప్పగిస్తున్న సర్పంచ్ ఆంజనేయులు

మతిస్థిమితం లేని మహిళకు చేయూత

జనగామ రూరల్, జనవరి 6: మతిస్థిమితం లేని మహిళకు సర్పంచ్ చేయూతనందించారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని పెంబర్తిలో రెండు రోజులుగా మతిస్థిమితం లేని మహిళ సంచరిస్తుండడంతో గ్రామస్తులు స్థానిక సర్పంచ్ అంబాల ఆంజనేయులుగౌడ్‌కు తెలిపారు. వివరాలు తెలుసుకోగా ఆరేళ్ల క్రితం భర్త నుంచి విడిపోయిన మహిళ మానసిక స్థితి సరిగా లేదు. దీంతో సఖీ కేంద్రం నిర్వాహకులు పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై శ్వేత అక్కడికి చేరుకొని మహిళ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తన స్వస్థలం ఖమ్మం, నాపేరు సునీత తెలుపడంతో కౌన్సెలింగ్ ఇచ్చి అక్కడికి పంపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూల రవిగౌడ్, వార్డు సభ్యులు సంకటి యాదగిరి, ఇబ్రహీం, బీఆర్‌ఎస్ నాయకులు ఆత్మకూరి యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శన

పాలకుర్తి, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో శనివారం గూడూరులో కళాప్రదర్శనలు ఇచ్చారు. సంక్షేమ పథకాలపై పాటల రూపంలో కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. గడిపె బాలయ్య, గద్దర్ సాంబయ్య, తిప్పర్తి శ్రీనివాస్, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్‌కుమార్, ఎడవెల్లి విజయ పాల్గొన్నారు.

'జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

దేవరుప్పుల, జనవరి 6 : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ నాయకులు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని కోరారు. ఈ మేరకు శనివారం వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన యశస్వినీరెడ్డి మాట్లాడుతూ జీపీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జీపీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హత కలిగిన కారోబార్లకు గ్రామ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. సంఘం మండల అధ్యక్షుడు బస్వ రాంచందర్, దేవరుప్పుల కారోబార్ వెంకట్‌రెడ్డి, కార్మికులు ఉప్పలయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 6 : మండలంలోని తాటికొండకు చెందిన కడియం యువసేన సోషల్ మీడియా ఇన్‌చార్జి మేకల శ్రీకాంత్ తండ్రి కొమురయ్య, ఇదే గ్రామానికి చెందిన గుర్రపు రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలను శనివారం కడియం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య దంపతులు, బీఆర్‌ఎస్ శ్రేణుల మృతుల కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పొన్న శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, రైతుబంధు సమితి సభ్యుడు, జిల్లా నాయకుడు రాపోలు మధుసూదన్ రెడ్డి, నాయకులు అక్కనపల్లి బాలరాజు, ఎల్మకంటి నాగరాజు, హఫీజ్, యాట అశోక్, ఇల్లందుల విజయ్, సంపత్ రాజు, శివచరణ్, పల్లె శ్రీనివాస్, సూత్రపు సంపత్, యాద రజినీకుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నర్మెట, జనవరి 6 : మండల కేంద్రానికి చెందిన ప్రజ్ఞపురం లక్ష్మయ్య, వంగ ఏశవ్వ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలను స్థానిక సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపగోని శ్రీనివాస్, వార్డు సభ్యులు పాతూరి శేఖర్, ముక్కెర మహేందర్, ప్రజ్ఞపురం అంజయ్య, కనకయ్య, యాదగిరి, నాగయ్య, రాజేశ్, నరహరి, కల్లూరి గణేశ్, యాదగిరి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి : ఏసీపీ

అధికారులకు సూచనలిస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 6 : రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులతోపాటు వాహనచోదకులు కృషి చేయాలని ఏసీపీ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం స్థానిక ఏసీపీ కార్యాలయంలో నే షనల్ హైవే అధికారులతో ఆయ న సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ జాతీయ రహదారిపై లైటింగ్, సైన్ బోర్డులు, స్టడ్స్ వంటివి ఏర్పాటు చేస్తే రోడ్డు ప్రమాదాలను కొంతమేరకైనా నివారించవచ్చని సూచించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మ ద్యం సేవించి వాహనాలు నడుపొద్దన్నారు. వాహనాలకు రిజిస్ట్రేషన్ పత్రాలతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి సీఐలు సట్ల రాజు, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సైలు నాగరాజు, రఘుపతి, వినయ్, ప్రవీణ్, హరి, నేషనల్ హై వే మేనేజర్ నవనీత్, డీఈ కృష్ణారెడ్డి, ఏఈలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి

అంజయ్య(ఫైల్)

లింగాలఘనపురం, జనవరి 6 : గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి చెందిన ఘటన మండలంలోని బండ్లగూడెంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడేనికి చెందిన రేషన్ డీలర్ మద్దెల అంజయ్య(65) శనివారం జరిగిన ప్రజాపాలన కార్యక్రమానికి హాజరయ్యాడు. రేషన్ కార్డు హోల్డర్లకు పలు సూచనలు, సలహాలిస్తూ కొత్తగా రేషన్‌కార్డు అవసరమైన వారితో దరఖాస్తు చే యించాడు. ఇంతలోనే ఛాతీనొప్పి రావడంతో ఇంటికెళ్లాడు. కుటుంబ సభ్యులు అంజయ్యను జనగామలోని దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందాడు. ఈ ఘటనతో స్థానికంగా విషాదం నెలకొంది. మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.